బడుగు, బలహీన వర్గాలపై ఆలోచించే వ్యక్తి పుట్ట మధూకర్

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాకూబ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, మే 24 : బడుగు, బలహీన వర్గాలపై ఆలోచించే వ్యక్తి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎస్కే యాకూబ్ అన్నారు. మంథనిలోని రాజగృహలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. ప్రస్తుత మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి ఆరు గ్యారెంటీలతో 420 హామీలను అమలు చేస్తామని ప్రజలకు మాట ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. కేవలం అధికారాన్ని అనుభవిస్తూ ప్రజల కష్టాలను గాలికి వదిలేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని పుట్ట మధూకర్ పోరాటం చేస్తున్నారన్నారు. కేవలం అధికారం మాత్రమే ఆశించే వ్యక్తి కాదని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం తపన పడే వ్యక్తి పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత ఎంపీని పట్టించుకోవడం లేదని పుట్ట మధూకర్ మాట్లాడిన తీరును రాష్ట్రంలోని దళితులు, నాయకులు స్వాగతిస్తుండగా మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు మాత్రం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మధూకర్‌పై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసినా.. అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు అంగూర్, ఆసీఫ్, ఇర్ఫాన్, బాబా, జావీద్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు, కొనుగోలు దారులకు, ఫైనాన్స్, బ్యాంకింగ్ సంస్థలకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ జాలూరి సంధ్య, భర్త: రాజు మరియు జాలూరి రాజేష్, తండ్రి: లక్ష్మణ్, నివాసం: కళ్యాణ్‌నగర్, గోదావరిఖని, మం॥ రామగుండం, జిల్లా: పెద్దపల్లి గారు శ్రీమతి చీకటి అలియాస్ చీకట్ల అనసూయ, భర్త: మొండయ్య, నివాసం: గ్రా॥ ఓదెల, జిల్లా: పెద్దపల్లి గారి హక్కుభుక్తములలో గల నివాసయోగ్యంగల గృహము, రిజిష్టరు దస్తావేజు నెం. 705/1983 ద్వారా పెద్దపల్లి సబ్ రిజిష్ట్రారు కార్యాలయము నందు శ్రీమతి చీకటి అనసూయ పేరిట రిజిస్ట్రేషన్ కాబడి, పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం, రామగుండం మునిసిపాలిటీ కోడ్ నెంబర్ 2007011 పరిధిలోని జనగామ గ్రామ శివారు, గోదావరిఖని ఎఫ్‌సీఐ రోడ్, కళ్యాణ్‌నగర్ లోకాలిటీ యందలి విస్తీర్ణం: 198.00 చ॥గ॥ స్థలలోని ఇ.నెం. 16-9-184, 16-9-185, 16-9-186 (ఓల్డ్ హౌస్ నెం. 50-19/1) గల ఏసీసీ రేకుల కప్పు ఇల్లు. ఇట్టి ఆస్తిపై ఎవరికి ఏమైనా అక్షేపణలు కాని, అభ్యంతరాలు కాని, హక్కులు కానీ ఉన్న ఎడల, ఈ ప్రకటన వెలువడిన పది (10) రోజులలో తగు సాక్ష్యాధారాలతో ఈ క్రింద తెలిపిన చిరునామాలో తెలుపగలరు మరియు సరియగు సమయములో ఎలాంటి అభ్యంతరాలు రాని యెడల నా క్లయింట్ మీగతా రొక్కం చెల్లించి, రిజిష్టర్ దస్తావేజు పొందగలరు మరియు సరియగు సమయం తరువాత వచ్చు అక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు.. సం/- **నామ్‌తాబాద్ కిరణ్ జీ,**
న్యాయవాది

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★KNR తీగలగుట్టపల్లిలో KCR బిల్డింగ్ దగ్గర అయోధ్యనగర్‌లో 50 & 30 ఫీట్ల రోడ్లతో 194 చ.గ.ల టు ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. సెల్: 96183 37209, 76710 65100.
NTK-330283

WANTED

jobs Apply Now!

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ దాసరి వేణు

ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి/ పెద్దపల్లి రూరల్ మే 24: ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ దాసరి వేణు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శనివారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13,500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3,500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని సెంటర్ ఇన్‌చార్జికి సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపివేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

కోల్‌సిటీ, మే 24: వామపక్ష భావజాలంను అంతరం చేయడం ఎవరితరం కాదని, సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న క్రమంలో పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా ముందుకు తీసుకెళ్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్‌కౌంటర్ పేరుతో చంపుతూ పైశాచిక ఆనందంను పొందుతూ ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తున్నదని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కనపెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత నక్సలైట్ల ఏరివేతను కేంద్రం చేపట్టడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగార్‌ను ఆపి శాంతి చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకరన్న, తాండ్ర సదానందం, నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, కే కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, స్వామి, మార్కపురి సూర్య, ప్రీతం, చంద్రశేఖర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌లో నిజాలు బహిర్గతం చేయాలి

రామగిరి, మే 24 : ఆపరేషన్ సింధూర్‌లో దాగి వున్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, పహెల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 నుంచి 24 వరకు తలపెట్టిన నిరసన ఆందోళన కార్యక్రమాలకు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మండలంలోని సెంటనరీ కాలనీలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆకుల వెంకన్న మాట్లాడుతూ, పహెల్గాంలో పర్యాటకులను అత్యంత దారుణంగా కాల్చి చంపడాన్ని సమాజమంతా విస్తృతంగా ఖండించిందని లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన ఈ ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే భద్రత లోపాలతో సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ప్రజాస్వామ్య ప్రజాభిప్రాయం డిమాండ్‌గా ముందుకు వచ్చిందన్నారు. పహెల్గాం హత్యలపై సమగ్ర ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలని ఆపరేషన్ సింధూర్‌లో దాగివున్న నిజ నిజాలన్ని కోణాలను బహిర్గతం చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు లక్ష్మి, తార మ్మ, రాజమ్మ, పద్మ, రేణుక, స్రవంతి, శంకరమ్మ, తిరుమల పాల్గొన్నారు.

ఆరుగురికి కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వులు

ఉద్యోగ నియామకపు ఉత్తర్వులతో డిపెండెంట్‌లు

గోదావరిఖని, మే 24: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో శనివారం మెడికల్ ఇన్‌వాలిడేషన్, చనిపోయిన ఎన్‌సీడబ్ల్యూ ఉద్యోగుల డిపెండెంట్లు ఆరుగురికి కారుణ్య నియామకపు ఉద్యోగ ఉత్తర్వులను ఆర్జీ-1 ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్ అందజేశారు. సింగరేణి మెడికల్ బోర్డులో ఆన్‌ఫిట్‌తో వారి కుటుంబ సభ్యులకు డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించినట్లు ఈ సందర్భంగా ఓస్‌వోటు జీఎం పేర్కొన్నారు. వారికి ఆర్జీ-1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐటీయూసీ నాయకులు అరెల్లి పోశం, సీఎంవోఏఐ క్రాంతికుమార్, ఏరియా ఇంజినీరు దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, అసిస్టెంట్ సంతోశ్ ఉన్నారు.

గురుకులాల్లో తాత్కాలిక ఉపాధ్యాయ, అధ్యాపకుల భర్తీ

- 27లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌కే దేవసేన

పెద్దపల్లి కమాన్, మే 24 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కాళేశ్వరం జోన్-1 పరిధిలోని 25 గురుకుల విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలో వివిధ సబ్జెక్టుల్లో తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ పెద్దపల్లి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌కే దేవసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జోన్‌లో పరిధిలోని కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని సైన్స్, ఆర్ట్స్ పాఠశాల/ కళాశాలల్లో ఖాళీగా ఉన్న తెలుగు, హిందీ, ఇంగ్లిషు (లాంగ్వేజెస్) బోధన కోసం జూనియర్ లెక్చరర్స్/పీజీటీ/టీజీటీ , హెల్త్ సూపర్‌వైజర్/పీఈటీ/పీడీలను ఈ నెల 29న ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మ్యాథమెటిక్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు ఉపాధ్యాయ, అధ్యాపకులతో పాటు లైబ్రెరియన్ల ఎంపికను ఈ నెల 30న చేపట్టనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో అభ్యర్థుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని గురుకులాల్లో ఖాళీల భర్తీకి ములుగు జిల్లా జాకారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర)లో పాఠ్యాంశాల బోధనపై అభ్యర్థులకు డెమోలు నిర్వహిస్తామని చెప్పారు. సొసైటీ పరిధిలోని బాలికల విద్యాలయాల్లో పని చేసేందుకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పీటీజీ పోస్టులకు యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 50 శాతం మార్కులు సంబంధిత సబ్జెక్టులో సాధించి, పీజీతో పాటు బీఈడీ ఉత్తీర్ణులు కావాలన్నారు. టీజీటీ పోస్టులకు యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ, బీఏ, బీకామ్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించి బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పీఈటీ/పీడీ పోస్టులకు యూజీడీ-పీఈడీ/బీపీఈడీ/ఎంపీఈడీ అర్హత కలిగి 50 శాతం మార్కులు ఉండాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ పోస్టులకు జనరల్ నర్సింగ్, జీఎన్ఎం లేదా బీఎస్సీ (నర్సింగ్) ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి, అర్హతల గల అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ లోపు తమకు సమీపంలోని ఏదైనా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే రోజు మాత్రం అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని దేవసేన తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

పెద్దపల్లి, మే 24 : రాబోయే నాలుగైదు రోజుల్లో భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్‌శాఖ పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇంజినీర్, సెక్షన్ ఆఫీసర్ నిరంతరం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912 కాల్ చేయాలని సూచించారు.

రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలి

కాల్వశ్రీరాంపూర్, మే 24 : పంటల సాగులో విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడడంతో భూసారం దెబ్బతిని పంట దిగుబడులు అనుకున్న స్థాయిలో రావని కూనారం వ్యవసాయ పరిశోధనా స్తానం శాస్త్రవేత్త సిద్ది శ్రీధర్ అన్నారు. మండలంలోని తారుపల్లిలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ, పంటల సాగులో విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడవద్దని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. సరైన సమయంలో, సరైన మోతాదులో, సరైన దశలో మందులు వేసుకోవాలన్నారు. అనంతరం వరి వంటి పంటలు వేసినట్లయితే భూసారం పెరిగి, అధిక దిగుబడి వస్తుందన్నారు. పొలంలో సేంద్రియ ఎరువులైన పశువుల పేడ వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ శాస్త్రవేత్త పోల్సాని మధూకర్‌రావు, ఏడీఏ శ్రీకాంత్, ఏవో నాగార్జున, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ సర్పంచులు గాజనవేన సదయ్య, దేవేందర్‌రావు, మాదాసి సతీష్, లింగయ్య, గోపాల కిషన్‌రావు, మార్కెట్ డైరెక్టర్లు, ఏఈవోలు, రైతులు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులున్నారు.

ఉచితవైద్య శిబిరం

ముత్తారం, మే 24 : మండలంలోని పోతారం గ్రామంలో పెద్దపల్లి కేంద్రంలోని శ్రీ విరాట్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ రాజ్ కుమార్, డా. చంద్రకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బందిని మాజీ సర్పంచ్ మహేందర్ శాలువాతో సన్మానించారు. దవాఖాన సిబ్బంది సదానందం, రాజు గ్రామస్తులున్నారు.

జెన్‌కో సీఎండీని కలిసిన 1535 యూనియన్

జ్యోతినగర్(రామగుండం), మే 24: తెలంగాణ రాష్ట్ర జెన్‌కో సీఎండీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ హరీశ్‌ను రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ 1535 యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ విద్యుత్ సౌధలో యూనియన్ సెంట్రల్ అధ్యక్షుడు ఎంఏ వజీర్ ఆధ్వర్యంలో కలిసి సీఎండీకి పూల మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ తెలంగాణ ట్రాన్స్‌కో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ 1535 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ తఖీ, నాయకులు సిర్ర అనంద్‌కుమార్, అబ్దుల్ ఖాదర్, సుమదురి, కే రవి, కే శ్రీనివాస్, రమేశ్, బాలరాజ్, ఆనంత్‌రెడ్డి, అభిలాశ్, రాజు, అవినాశ్, హజీం, తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కమాన్‌పూర్, మే 24 : గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో కాలిందిని సూచించారు. మండలంలోని పెంచికల్‌పేటలో శనివారం ఎస్సారెస్పీ కాల్వల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న పూడికతీత పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కూలీలు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును తమ బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. ఉదయం సమయంలోనే పనులు చేసుకుని ఇంటికి వెళ్లాలని, పని చేసే ప్రదేశాలకు తాగు నీటిని తీసుకెళ్లాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో లలిత, ఏపీవో లావణ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రామపాలన అధికారి పరీక్ష

పెద్దపల్లి, మే 24 : గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ నెల 25న ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే పరీక్షకు జిల్లాలోని 90 మంది అభ్యర్థులు హాజరవుతారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ షాపులను మూసివేయాలన్నారు. ఆర్డీవో బీ గంగయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, కలెక్టరేట్ సీ విభాగం సూపరింటెండెంట్ ప్రకాశ్ పాల్గొన్నారు.

పిడుగు పాటుకు రెండు ఇడ్లు ధ్వసం-ఆస్థి నష్టం

పిడుగు పాటుతో కూలిన పైకప్పు

ఎలిగేడు,మే 24 : పిడుగు పాటుకు రెండిండ్లు దెబ్బతినడం తో పాటు పలువురి విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయిన ఘటన మండలంలో జరిగింది. ఎలిగేడు మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి పడిన పిడుగు పాటుతో ఇరుగురాల లచ్చయ్య కు చెందిన పెంకుటిల్లు పైకప్పు కూలిపోయింది. ఇంటిలోని విద్యుత్ పరికరాలైన టీవీ, ఫ్రిజ్, ఫ్యాన్లు కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లినట్లు లచ్చయ్య ఆవేదన వ్యక్తచేశాడు. ఇదే క్రమంలో ఇరుగురాల బొందయ్యకు చెందిన బిల్డింగుకు చెందిన బీమ్ సై తం పాక్షికంగా దెబ్బతినడంతో పాటు టీవీ కాలిపోయినట్లు వా పోయాడు. మండల రెవెన్యూ అధికారిని జయలక్ష్మి శనివారం బాధితుల గృహాలను సందర్శించి నష్టపోయిన వారి వివరాలను నమోదు చేసుకొని ఉన్న తాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

కార్పొరేట్ సివిల్ జీఎంకు ఆత్మీయ సన్మానం

రామగిరి, మే 24 : ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ సివిల్ విభాగం జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణను శనివారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వైవీ శేఖరబాబు, కే యాదయ్య, ఫైనాన్స్ ఏజీఎం పీ శ్రీనివాసులు, సివిల్ ఏజీఎం పీ నాగేశ్వర రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జే రాజశేఖర్, విభాగాధిపతులు పీ రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, జనార్దన రెడ్డి, పీడీ సుధాకర్, చంద్రశేఖర్, రామారావు, రమేశ్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ముత్తారం, మే 24 : మండలంలోని మచ్చుపేటలో గ్రామంలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను మంథని హౌసింగ్ ఏఈ అంకూస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండ్లను త్వరగా నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ దశల వారీగా బిల్లులు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ కార్యదర్శి జాన్సీ పాల్గొన్నారు.

సయ్యద్ జావిద్ పాషాకు స్ఫూర్తి పురస్కారం

ముత్తారం, మే 24: మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జావిద్ పాషా స్ఫూర్తి పురస్కారానికి ఎంపికయ్యాడు. జావిద్ పాషా కొన్నేళ్లుగా మోటివేషనల్ స్పీకర్‌గా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు శిక్షకుడిగా వారిలో మోటివేషన్ కల్పించి బహుమతులను ఇచ్చి ప్రోత్సహించి పేద విద్యార్థులు చదువుకు సాయం చేస్తున్న జావిద్ పాషాను వసుంధర విజ్ఞాన వికాసం మండలి జ్యూరీ కమిటీ గుర్తించి ఎంపిక చేసింది. జూన్ 10న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో వసుంధర విజ్ఞాన వికాసం మండలి స్ఫూర్తి పురస్కారాన్ని అందజేయనున్నారు.

క్యాంటిన్ వసతి కల్పించాలి

గోదావరిఖని, మే 24: సింగరేణి కాంట్రాక్ట్, ఆవుట్‌సోర్సింగ్ కార్మికులకు మెడికల్, క్యాంటిన్ సౌకర్యాలు కల్పించాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లును కోరారు. శనివారం సెంటనరీ కాలంలోని జీఎం కార్యాలయంలో డైరెక్టర్‌ను కలిసిన జనక్‌ప్రసాద్ మెడికల్,క్యాంటీన్ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పర్సనల్ జీఎంను నియమించాలని వినతిపత్రం అందజేశారు. యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, సదానందం, దేవి భూమయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఉడుత శంకర్ ఉన్నారు.

లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ

పెద్దపల్లి , మే24: జిల్లాలో మొదటి విడత కింద 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలో మొత్తం 224 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతగా 125 మంది అభ్యర్థులకు ఈనెల 26 సోమవారం నుంచి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

వయోజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ లక్ష్యం

ధర్మారం,మే24: వయోజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ లక్ష్యమని స్తానిక ఎంఈవో పీ ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో శనివారం నిర్వహించిన 'ఉల్లాస్ సర్వే' అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్ల